COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 24 జూన్, 2023.

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రివర్యులు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : ఎటపాక మండలంలో వరద తాకిడికి గురైన అన్ని గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా గుర్తించి నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్రకటించాలని కోరుతూ..**

**అయ్యా!**

అల్లూరి సీతారామరాజు(ఏ.యస్.ఆర్. రంపచోడవరం) జిల్లా ఎటపాక మండలంలో నేను ఈ నెల 20 – 21 తేదీలలో పాదయాత్ర చేశాను. గ్రామ వాసుల్ని కలుసుకొని మాట్లాడాను. 2022 జూలై నెలలో వచ్చిన వరదలకు ఈ మండలంలో 67 గ్రామాలు నీట మునిగాయి. కానీ పోలవరం నిర్వాసితుల లిస్టులో ఈ గ్రామాలు లేవు. వై.యస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కట్టడానికి నిర్ణయించుకున్నప్పుడు 2006లో 13 గ్రామాలు మాత్రమే ప్రకటించింది. సిపిఎం పార్టీ దశలవారీగా పోరాడి 2013 నిర్వాసితుల చట్టాన్ని సాధించిన తర్వాత అనేక పోరాటాల క్రమంలో ఎటపాక మండలంలో 42 గ్రామాలను నిర్వాసితుల లిస్టులో చేర్చడం జరిగింది. కానీ ఈ మండలం 41.15లో లేదు. గత వరదల్లో 37 వద్దనే మండలం అంతా మునిగిపోయిన పరిస్థితి ఉన్నది. ప్రజలు గత జూలైలో వచ్చిన వరదలకు తీవ్రంగా నష్టపోయారు. కరెంటు లేక, ఆరోగ్య సౌకర్యాలు అందక, రవాణా సౌకర్యాలు లేక, చీకట్లో మగ్గిపోయారు. తినడానికి తిండి లేక ఆకలికి అలమటించారు.

మునిగే గ్రామాలు 67 కాగా పరోక్షంగా ఈ వరద తాకిడికి గురయ్యే గ్రామాలు మరో 20 ఉంటాయి. దాదాపు మొత్తం 90 గ్రామాలు గోదావరి వరదతో పాటు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన ముంపునకు గురవుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా 42 గ్రామాలు మాత్రమే ప్రకటించింది. అయితే ఈ ప్రకటించిన గ్రామాలు కూడా 45.72 కాంటూరులో ఉన్నట్లుగా చెబుతున్నది. కానీ జూలై నెల 2022లో వచ్చిన గోదావరి వరద 37వ కాంటూరు వద్ద ఎటపాక మండలంలోని 67 గ్రామాలను ముంచేసింది.

అందుకని ఈ కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా ఒకేసారి ఎటపాక మండలంలో వరద తాకిడికి గురైన అన్ని గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా గుర్తించి వారికి నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్రకటించాలని, ఇంటికి ఇల్లు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ప్రకారం అందరికీ డబ్బులు చెల్లించి, ముంపు లేని చోట ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరుతున్నాము.

ఈ సంవత్సరం వరదలు రాకముందే ముందస్తు చర్యలు తీసుకొని అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి